# కూనలమ్మ పదాలు



కూనలమ్మ పదాలు అనేవి ప్రజాబాహుళ్యంలో ప్రసిద్ధి పొందటానికి కారణం, తమదైనందిన జీవితాల అనుభవసారంతో పెద్దల నోటినుంచి జాలువారిన పదస్రవంతి కావటమే. ఇందులో కొన్ని పాతవి, కొన్ని ఆరుద్ర గారివి, మరి కొన్ని కొత్తవి కలగలుపుగా ఉన్నాయి. ఇంకా నేను విననివి, చదువుకోనివి , నాకు తెలియనివి చాలా ఉండి ఉంటవి. మీకు తెలిసినవి ఏవన్నా పంపిస్తే సంతోషంగా ప్రచురిస్తాను.

మీ వంశీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

జపతపంబులకన్న
చదువుసాములకన్న
ఉపకారమే మిన్న
ఓ కూనలమ్మ

అన్నమిచ్చిన వాని
నీతినిచ్చిన వాని
నపహాసించుట హాని
ఓ కూనలమ్మ

ఆడి తప్పినవాని
ఆలిసి ఏలని వాని
ఆదరించుట హాని
ఓ కూనలమ్మ

మగని మాటకు మాటి
ఎదురుపల్కెడు బోటి
మృత్యుదేవత సాటి
ఓ కూనలమ్మ

నలుపు చెలమ మడ్డి
గరిక పోచే గడ్డి
కానకుంటే గుడ్డి
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కపితారసపు జల్లు
ఖడ్గాల గలగల్లు
కరణాలకే చెల్లు
ఓ కూనలమ్మ

దుర్యోధనుడు భోగి
ధర్మరాజొక జోగి
అర్జునుడే ఒక యోగి
ఓ కూనలమ్మ

భీష్ముడు అనుభవశాలి
భీముడు బలశాలి
కర్ణుడే గుణశాలి
ఓ కూనలమ్మ

చిన్ని పాదములందు
చివరి ప్రాసల చిందు
చేయు వీనుల విందు
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పెను సమాసములున్న
పెద్దవృత్తములకన్న
చిన్నపదమే మిన్న
ఓ కూనలమ్మ

తాను మెచ్చిన కొమ్మ
తళుకు బంగారు బొమ్మ
వలపు గుడ్డి కదమ్మా
ఓ కూనలమ్మ

మనసు తెలుపని భాష
మంచి పెంచని భాష
ఉత్త సంద్రపు ఘోష
ఓ కూనలమ్మ

మిసిమి మెచ్చెడు తులువ
పసిడికిచ్చును ఎలువ
నాకు చాలును చెలువ
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

భాగవతము భక్తి
భారతము యుక్తి
రామకథ రక్తి
ఓ కూనలమ్మ

ప్రభువులే కానిమ్ము
పేదలే కానిమ్ము
చివరికి అవరాదుమ్ము
ఓ కూనలమ్మ

చెరుకు రసముల ఊట
చిన్మయత్వపు తేట
అచ్చ తెనుగు మాట
ఓ కూనలమ్మ

గడ్డి పోచలు పేని
గట్టి ఏనుగునేని
కట్టువాడే జ్ఞాని
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

భక్తి తేనెల ఏరు
పసిడి కలల బిడారు
కలిసి పోతనగారు
ఓ కూనలమ్మ

హరుడు అధికుడు కాడు
నరుడు అల్పుడు కాడు
ఎవరికి వారే ఈడు
ఓ కూనలమ్మ

వలసపోయిన వారు
తిరిగేరు పలుమారు
ప్రియమయిన సొంతూరు
ఓ కూనలమ్మ

ఉత్తరాన హిమమ్ము
దక్షిణాన గ్రీష్మమ్ము
మనధాత్రి సొంతమ్ము
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ప్రతిరోజు ఓ కూర
తిన్నాక మరి నోరార
కావాలి గోంగూర
ఓ కూనలమ్మ

పొద్దున్నే చింతకాయ
మధ్యాహ్నం దోసకాయ
ముసిమాపుకి ఆవకాయ
ఓ కూనలమ్మ

చెలుల చీరలు దోచి
చెట్టి చీరను గాచి
చేసెనే దోబూచి
ఓ కూనలమ్మ

కుండలే భాండములు
కుక్కలే శునకములు
ఆడువారే స్త్రీలు
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కావాలి బాబూ తెల్లని చర్మం
లేకుంటె తప్పదు నీకు ఖర్మం
తెలుసుకో అసలు మర్మం
ఓ కూనలమ్మ

జూదం ఆడగరాదు
ఆడి ఓడగరాదు
తగులుకుంటే మరి పోదు
ఓ కూనలమ్మ

స్వంత వంటలచేత
తగిలె కుక్కరు వాత
దాని రుచీ రోత
ఓ కూనలమ్మ

మరిది గీసిన గీత
దాటింది సీత
రాముడి గుండెకు కోత
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మత్స్యమై ఏతెంచె
సోమకుని మర్దించె
వేదాల రక్షించె
ఓ కూనలమ్మ

తాబేలుగా మారి
నగము నిల్పెను శౌరి
సుధను పంచెను నారి
ఓ కూనలమ్మ

హిరణ్యాక్షుని దునిమి
కిరీటి చూపె తన బలిమి
రక్షింపబడె భూమి
ఓ కూనలమ్మ

నరహరీంద్రుని రూపు
భక్తులకు దయ చూపు
అరిని యమపురి పంపు
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మూడు అడుగుల నేల
త్రివిక్రమునికి ఏల
మోక్షమిచ్చుటే లీల
ఓ కూనలమ్మ

తల్లినే బ్రతికించె
పరశువును ధరియించె
క్షత్రియుల శిక్షించె
ఓ కూనలమ్మ

ధనువు రాముడయి తుంపె
రావణాసురిని జంపె
గర్భిణి ని వనికి పంపె
ఓ కూనలమ్మ

కృష్ణుడయి చరియించె
అసురులను మర్దించె
ధర్మమును వెలయించె
ఓ కూనలమ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

భవబంధముల వదలి
బుద్ధుడై తా కదలి
ప్రవచించె వనమాలి
ఓ కూనలమ్మ

కలియుగాంతమునాడు
కల్కిగా వస్తాడు
కలిని హరియింపచేస్తాడు
ఓ కూనలమ్మ


PDF created with pdfFactory trial version www.pdffactory.com

విఘ్నమ్ములను నెట్టి
విజయమ్ములను పట్టి
ఇచ్చు పార్వతి పట్టి
ఓ కూనలమ్మా

కవిలోకమున మిన్న
కవితచూసిన వెన్న
తెలుగన్న పోతన్న
ఓ కూనలమ్మా

వేపాకు వైద్యాలు
వేమన్న పద్యాలు
తెలుగులో హృద్యాలు
ఓ కూనలమ్మా

ఇంతిమోమున సిగ్గు
ఇంటి వెలుపలి ముగ్గు
పరిసరాలకే సిగ్గు
ఓ కూనలమ్మా

మంచినెంచెడి మాట
మరుగయిన ఆ చోట
నిలువ దగదొక పూట
ఓ కూనలమ్మా



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కలిమి పోయిన వచ్చు
బలము పోయిన వచ్చు
చెలిమి పోయిన రాదు
ఓ కూనలమ్మా

చాలి చాలని మెతుకు
సౌఖ్యమెరుగని బ్రతుకు
దినదినమ్మున చితుకు
ఓ కూనలమ్మా

చదువు చెప్పే గురువు
సంఘానికి ఆధరువు
జ్ఞాన తరువునకు ఎరువు
ఓ కూనలమ్మా

బ్రతుక నేర్పినవాడు
బరతుకు దిద్దినవాడు
బడిపంతులనువాడు
ఓ కూనలమ్మా

ఐకమత్యమే బలము
ఆత్మతృప్తియే సుఖము
సత్యచింతన జయము
ఓ కూనలమ్మా



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆదర్శములు జాస్తి
ఆచరించుట నాస్తి
కావలసినది ఆస్తి
ఓ కూనలమ్మా

ఆడిచూసిన ఆట
అనుభవజ్ఞుల మాట
దారిబత్తెపు మూట
ఓ కూనలమ్మా

ముఖము చూస్తే ముద్దు
రకము చూస్తే మొద్దు
వాని స్నేహము వద్దు
ఓ కూనలమ్మా

మనిషి చూస్తే సొంపు
మాట చూస్తే ఇంపు
మనసు చూస్తే కంపు
ఓ కూనలమ్మా

ఇంట పిల్లల బాధ
బయట అప్పుల బాధ
ఇదే మధ్యతరగతి బాధ
ఓ కూనలమ్మా



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పండులో రసముండు
పడుచులో సొగసుండు
పైసలో జగముండు
ఓ కూనలమ్మా

ఎంకి పాటల సొగసు
ఎంత మందికి తెలుసు
హత్తుకొనె నా మనసు
ఓ కూనలమ్మా

అప్పు ఆష్ఠీ కాదు
ఆలు రంభా కాదు
రాయి రత్నమ్ము కాదు
ఓ కూనలమ్మా

తెలుగుజాతికి జయము
తెలుగు తల్లికి యశము
వసుధకెల్లను శుభము
ఓ కూనలమ్మా

Vamsi M Maganti www.maganti.org contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఒక బుడబుక్కలవాడు ఈ కింది పిధంగా తన బాధలు, గోడు
పెళ్ళబోసుకున్నాడు.

డబుడక్ డబుడక్ డబుడక్ డబుడక్
అభం జెప్పుతా శుభం జెప్పుతా
భూతం జెప్పుతా భాపి జెప్పుతా
ఇరిపగానికీ తావేముందీ
యెందు పుట్టితినో యేడ బెరిగితినో
యెలమల నుండీ సేతువు దాకా
పిశాఖ నుండీ బొంబయి దాకా
చూడని దేశం, వేయని వేషం
ఆడని మాటా, పాడని పాటా
త్రొక్కని వూరూ, యెక్కని గట్టూ
తాగని నీరూ, తూగని సత్రం
యెందు గాని లేదూ - యెందు పొల్లు వోదూ
పాడు దేవళం పీర్ల చావడి
సత్రం పొంచే యిల్లూ వాకిలి
అడిగిన వాడే బంధువు బలగం
పెట్టిన తల్లే దేవుడు దైవం
మగడే పొమ్మన మగువ బెట్టదా
కోడలె పొమ్మన కూతు రెట్టదా
అన్నం పున్నెం పాటించే ఈ
కర్మభూమిలో కడికే కరువా
నేడిక్కడ మరి రేపెక్కడనో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అభం జెప్పుతా శుభం జెప్పుతా
అభం జెప్పుతా శుభం జెప్పుతా
నా జీవితమే నీ కేర్పడనీ
అని చేయుదునా ఆశీర్వాదము
వద్దు వద్దు మా పగ వానికినీ
ఈ మా నీచపు నిత్య జీవితము
దిన దిన గండము దీర్ఘాయుష్యము
యెంత వాగినా జోల గింజలే
యెన్ని గప్పినా అతుకు బొంతలే
నూటి కొక్కడో కోటి కొక్కడో
మెచ్చి పలికితే బిచ్చం పెడితే
మిగిలిన వన్నీ తగిలిన వన్నీ
ఈసడింపులే యేవగింపులే
కసడు పల్కులే కసరి తోపులే
డబుడక్ డబుడక్ డబుడక్ డబుడక్

అభం జెప్పుతా శుభం జెప్పుతా
తాతల తాతల తాతల నుండీ
వచ్చిందయ్యా మా యీ వృత్తీ
మానము దీసే హీనపు వృత్తీ
తలలో రాసిన బమ్మ రాతనూ
తుడి చేసే మగ ధీరుడు గలడా!
డబుడక్ డబుడక్ డబుడక్ డబుడక్.

Key words: koonalamma, padaalu, arudra, budabukkala



PDF created with pdfFactory trial version www.pdffactory.com